
# రహస్యాన్ని మింగిన రాత్రి

**-సుంకరి రాంప్రసాద్**



''ఎవరు గురూ? ఫిగరు అదిరిపోతోంది''

''జానకని విశాఖ బ్రాంచి నుండి వచ్చిందిలే. కన్నెపిల్లే''

''ఇంకా పిల్లేమిటండీ బాబూ! అలా పిటపిట లాడిపోతుంటే! ముప్ఫయి ఏళ్ళుండవూ?''

''ఉంటే?''

''అంటే ఇంకా పిల్లేనా?''

''మరే! పెళ్లి కాంది పిల్లకాదూ?''

''పోదురూ బడాయి. పెళ్లికీ, పక్కకూ లంకేంటి? చిలక్కొట్టుడులుండవూ?''

''తప్పయ్యా! నిప్పట''

''ఎంత నిప్పయినా అలా ఉంచేస్తే చప్పబడిపోతుందండీ. రాజెయ్యాలి''

నవ్వులు!

వారి మాటలు ములుకుల్లా చెవులకు సోకుతున్నా ఏమీ పట్టనట్టు నిర్లిప్తంగా నడుచుకుంటూ వెళ్లి తన సీట్లో కూర్చుంది జానకి. ఆ మాటల తూపులు, మగాళ్ల ఆకలి చూపులు ఆమెకు అంతలా అలవాటైపోయాయి.

''పాపం! ఒంటరిగా ఉంటుందేమో! కొత్త ఊరుకదా! రాత్రికి తోడు కావద్దూ''

''ఎందుకు? చిలక్కొట్టుడుకా?''

పకపకమంటూ నవ్వులు.

''ఛీ! ఛీ! అలా మాట్లాడ్డానికి సిగ్గులేదూ?''

నవ్వుతున్న నోళ్లు ఠక్కున మూతబడ్డాయి.

''మీ తోటి ఎంప్లాయి గురించి అంత అసభ్యంగా మాట్లాడతారా? మీకు మాత్రం అక్కాచెల్లెళ్లు లేరూ? ఛీ! చదువుకోగానే సరా సంస్కారం ఉండాలి''

చప్పున కళ్లెత్తి చూసిందామె.

ఎవరో యువకుడు కోపంగా వారిని చీవాట్లు వేస్తున్నాడు. ఆడదంటే పక్కలో పడుకునే అంగడి బొమ్మలాగే తనను చూసిన ఈ మగలోకంలో తననూ ఓ మనిషిగా గుర్తించిన మొట్టమొదటి మగాడు.


కృతజ్ఞతగా అతనివంక చూసిందామె. అదే క్షణంలో అతడూ ఆమె వంక చూసాడు. ఆ చూపులోనే పలకరింపు. అంతే! చకచకా నడుచుకుంటూ వెళ్లిపోయాడు.

అప్పటినుండీ అతడెవరో తెలుసుకోవాలని ఆమె మనసులో ఉబలాటం. హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ అయివచ్చి ఇంకా నాలుగు రోజులు కూడా కాలేదు. ఆఫీసులో ఎవరెవరు పని చేస్తున్నారో కూడా తెలియదు. ఎవరిని అడుగుతుంది? ఒకవేళ అడిగినా 'వాడి గురించి జానకి వాకబు చేస్తోందిరా. అంటే ఇద్దరికీ ఏదో వుంది' అంటూ వాదులూ, వెక్కిరింతలు మిగులుతాయి. అందుకే మౌనంగా ఉండిపోయింది.

అయితే రెండురోజుల తరువాత అనుకోకుండా కలిసాడతడు బస్‌స్టాప్‌లో.

★★★

ఆరోజు...



**అడల్ట్స్ ఓన్లీ!**

ఆఫీసు విడిచాక ఇంటికి వెళ్లడానికి బస్సు కోసం ఎదురుచూస్తూ స్టాప్‌లో నిలు చుంది ఆమె.

''హలో జానకిగారూ!''

ఎవరిదో మగగొంతు వినిపించేసరికి తృళ్లిపడుతూ గిరుక్కున వెనుదిరిగి చూసింది. ఎదురుగా నవ్వుతూ నిలుచున్న అతడు. ఆమె కళ్లల్లో మెరిసిన ఆనందం.

''ఐయామ్ రఘు. అక్కౌంట్స్‌లో చేస్తు న్నాను. మీరు డిస్పాచింగ్‌లో కదా?''

ఆమెకు మగాళ్లతో మాట్లాడడమంటే భయం. ఔనన్నట్లు మెల్లగా తలాడిం చింది. ఒక్క క్షణం తరువాత ''చాలా థాంక్సండీ'' అంది మెల్లగా గొంతు పెగ ల్చుకుని.

''థాంక్సేంటీ. ఇప్పుడు సో నైస్ టు మీట్ యూ అని కదా అనాలి'' అన్నాడతను సీరియస్‌నెస్‌ను నటిస్తూ.

''అది కాదు'' అంటూ తలెత్తి అతనివంక చూసింది. అతని పెదవులపై అదే చిరునవ్వు. ఈసారి కాస్త అల్లరి. మళ్లీ చప్పున తల దించుకుని ''అదే! మొన్న మీరు ఆఫీసులో చేసిన సాయానికి...''

''ఓహ్ అదా!'' అంటూ గలగలా నవ్వాడతను. అంతలోనే ఠక్కున నవ్వు ఆపేసి ''నిజంగా అది సాయమేనంటారా? అయితే వట్టి థాంక్సేనా ! ఒక్క ఛాయ్ అయినా త్రాగించవచ్చుకదా?''

ఒక్క క్షణం తటపటాయించి ''పదండి'' అందామె మెల్లగా.

''థాంక్యూ!'' అంటూ ముందుకు అడుగు వేసాడతను. వెనుక ఆమె. కాస్త దూరంలోనున్న ఇరానీ టీస్టాల్‌వైపు నడవసాగారు.

''సాయంత్రం నాకు టీ అలవాటు. సరదాగా మీతో కలసి త్రాగొచ్చు కదా అని అలా అడిగా. సారీ! మిమ్మల్ని ఇబ్బంది పెట్టానా?'' అన్నాడతను.


''అబ్బే అదేంలేదు'' అందామె బిడియంగా.

అలా ప్రారంభమయింది వారిద్దరి మధ్యా పరిచయం. మొదట బస్టాప్‌లో కలసిన ప్పుడు పలకరించుకునేవారు. సరదాగా మాట్లాడుకునేవారు. అలా అలా సాయంత్రం షికారు పోయేంతవరకూ.

★★★

''ఏంటలా ఉన్నారు?'' అడిగాడు రఘు.

''ఊ!'' అంది జానకి ముభావంగా.




వారు టాంక్‌బండ్ మీద నడుస్తున్నారు మెల్లగా. ఆమె ముఖం వాడిపోయి ఉంది.

''ఏం జరిగింది? మళ్లీ ఆఫీసులో ఎవ రైనా కామెంట్స్ చేసారా?''

ఔనన్నట్లు తలాడించిందామె.

''ఎవరు?''

''టైపిస్టు సత్తిబాబు''

''వాడేదో అంటే మీరు తల దించుకు వచ్చేసారా? అసలు మీరు ఎందుకు ఊరు కుంటున్నారు? చెప్పిచ్చుకు కొట్టినట్టు సమాధానం చెప్పవచ్చుకదా!''

''ఎంతమందికని చెప్పమంటారు?'' ఆవేశంతో చిన్నగా వణికింది ఆమె గొంతు. సాయంత్రపు నీరెండలో అరుణ వర్ణాన్ని సంతరించుకుంది ఆమె ముఖం.

''ఫైళ్లు అందిస్తూ చేతులు తాకించే ప్యూన్ కుర్రాళ్లు , ఇది అలా కాదమ్మా అంటూ పైకి వ్రాలి సన్నసన్నగా తాకుతూ ''ఏమిటీ! ఒక్కదానివే ఉంటున్నావా?' అంటూ వెకిలిగా చూసే ముసలి హెడ్‌క్లర్కులూ 'రూమ్‌కేగా రండి. స్కూటర్‌పై పోదాం' అంటూ లిఫ్ట్ పేరుతో పచ్చిగా అడిగే కుర్ర క్లర్కులూ, పెళ్లికాని పిల్లంటే అంద రికీ లోకువే. అందునా నాలా ఒంటరిగా వుంటున్న ఆడదంటే మరీ అలుసు'' ఆమె గొంతు గద్గదమయింది.

''ఐయామ్ సారీ. మా మగాళ్ల తరఫున నేను క్షమాపణ చెబుతున్నా జానకి గారూ'' అన్నాడు రఘు నొచ్చుకుంటూ.

''మీరెందుకు సారీ చెప్పడం. మీలాంటి వారు ఒకరిద్దరు ఇంకా ఉండబట్టే మాలాంటివారు ఎలాగైనా ఉద్యోగాలను చేయగలుగుతున్నాం'' అందామె.

''మీరు మరీ పొగిడేయకండి. ఇప్పటికే మీ పక్కన నడవడానికి సిగ్గు పడు తుంటే''

''ఏం'' అన్నట్లు కనుబొమలు ముడివేస్తూ ఆశ్చర్యంగా చూసిందామె.

''అదే! తెల్లగా మల్లెపువ్వులా మెరిసిపోతున్న మీ ప్రక్క నల్లగా కాకిలా నేను నడు స్తుంటే సిగ్గుగా వుండదూ?'' చిన్నగా నవ్వుతూ అన్నాడతను.

ఆమె అప్రయత్నంగా అతనివంక పరీక్షగా చూసింది. నిజమే. నల్లగా, సన్నగా, పీలగా ఉన్నాడతను. కానీ ఆ నవ్వే కళ్లల్లో ఏదో తెలియని ఆకర్షణ ఉంది.

''మనిషికి ముఖ్యం రూపు కాదండీ మనసు. మల్లెపూవుకన్నా తెల్లనైన మనసుంది మీకు. ఇంకేం కావాలి. అయినా మీరు నలుపని ఎవరన్నారు. చక్కగా చామనఛాయ అయితేనూ!''

చిన్నగా మెరిసాయి అతని కళ్లు.

''అయితే నచ్చినట్లే''

చురుగ్గా చూసిందామె. చిన్నగా నవ్వాడతను.

''అదే! ఇన్నాళ్లూ నా ఛాయను చూసి నేనే ఛీ అనుకునే వాడ్ని. ఇప్పుడు మీరు మెచ్చారుగా. నాకూ నచ్చినట్టే''

'భలే మాటకారి' అనుకుందామె చిన్నగా నవ్వుకుంటూ.

''అయ్యో మీకూ వచ్చండీ. అందరూ రాదంటేనూ నిజమే అనుకున్నా'' అన్నాడతను ఆమెను ఆశ్చర్యంగా చూస్తూ.

తెల్లబోతూ చూసిందామె అతనివంక.

''అదే నవ్వండీ. నవ్వు మీకూ వచ్చు''

ఈసారి నవ్వు పట్టలేకపోయింది. కిలకిలమంటూ మనసారా నవ్వింది.

ఆమెవంక తీయగా చూస్తూ ''ఇది చాలా అన్యాయం సుమండీ'' అన్నాడతను సీరియస్‌గా.

''ఏం'' అన్నట్లు చూసిందామె.

''అదే! అంత అందమైన నవ్వును ఇన్నాళ్లూ ఎవరికీ కని

## A జోక్స్

వారం కోసం

''ఓ మాంఛి పనిమనిషిని చూడవోయ్, ఓ వారం రోజులు అవసరముంది'' అడిగాడు ప్రకాశం, గిరీశాన్ని.

''వారం రోజులకేనా తర్వాత అక్కర్లేదా?''

''తర్వాతెందుకూ, మా ఆవిడ ఊర్నించి వచ్చేస్తుందిగా'' చెప్పాడు ప్రకాశం.

-నాగం శివారెడ్డి (నెల్లూరు)

★★★

మొలతాడు

''నేను వచ్చినా పరాయి ఆడదాన్ని కన్నెత్తి చూడను'' శోభనం రోజే అన్నాడు భర్త భార్యతో.

కొన్ని రోజుల తర్వాత ఉదయం కాఫీ తాగుతూ - ''ప్రక్కింటావిడ మెడలో మంగళ సూత్రం లేదేంటీ?'' అనుమానంగా అన్నాడు భర్త.

''ఏమో నాకేం తెలుసు?'' అంటూనే శోభనం రోజునాటి భర్త మాటల్ని మననం చేసుకుంది భార్య.

మరికొన్ని రోజుల తర్వాత- ''ప్రక్కింటావిడ పొట్ట బాగా పెంచిందేవ్'' అన్నాడు భర్త.

వెంటనే భార్య ''వాళ్లాయనకి మొలతాడు లేదులెండి అందుకు'' విసురుగా అంది.

-కె. రామకృష్ణ (గుంటూరు)

పించకుండా దాచేయడం''

గిలిగింతలు పెట్టినట్టు ఉందామెకు. కానీ మరుక్షణం ఆమె ముఖం వాడిపోయింది.


''సారీ! మిమ్మల్ని బాధపెట్టినట్టున్నాను'' వాడిన ఆమె ముఖాన్ని చూసి నొచ్చుకుంటూ అన్నాడతను.

చిన్నగా నిట్టూర్చిందామె.

''లేదు రఘుగారూ! మనసు విప్పి ఈమాత్రం నవ్వగలుగుతుందీ మీ దగ్గరే. అందరిలా మనసారా నవ్వుకోవడానికి నేను పెట్టి పుట్టలేదు. నేను బియే చదువుతుండగానే నాన్న రిటైర్ అయ్యారు. అమ్మ అనారోగ్యానికీ, అక్కయ్య పెళ్లికీ నాన్నకు వచ్చిందంతా చెల్లిపోయింది. నేనూ, నా తరువాత మరో ఇద్దరు చెల్లి, తమ్ముడు. నా ప్రమేయం లేకుండానే కుటుంబ భారం నామీద పడింది. ఈ పట్నంలో అయితే అందరికీ నా జీతం చాలదని వాళ్లను ఆ పల్లెలోనే ఉంచి నేనిలా ఒంటరిగా ఉంటూ గడుపుకొస్తున్నాను. కానీ ఈ మగాళ్లు ఇలా కూడా బ్రతకనివ్వరేం? మాకు సాయం చేయవద్దు. సానుభూతీ చూపవద్దు. మా బ్రతుకుల్ని మమ్మల్ని బ్రతకనిస్తే చాలు. కానీ ఎందుకిలా అపవాదులూ, అపహాస్యాలూ, పచ్చిగా, కచ్చగా సాధించడాలూ, వేధించడాలూ!''

ఘనమైన హిమం కరిగి మందాకినైనట్లు జడమైన మనసు కదిలి కన్నీరై వరద కావేరై కనుగొనలలో కాల్వలు గడుతుంటే వెక్కి వెక్కి ఏడ్చిందామె.

నదికైనా, మదికైనా గండి పడితే వరదే అవుతుంది. నదికైతే ఆపేందుకు ఆనకట్టలు కావాలిగానీ మదికైతే ఓదార్చే స్నేహ హస్తం చాలదూ! అప్రయత్నంగా ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని అనునయంగా నిమిరాడతడు.




అతడే ఆమెను ఆర్తిగా దగ్గరకు తీసుకున్నాడో ఆ కాస్త ఆలంబనకూ ఆమే అతని ఎదపై సోలిందో ఆ స్వాంత పరిష్వంగంలో పరిసరాలను మరచిపోయారు వారు.

వారి మధ్య మాటలేం లేవు. మౌనమే మనసుకు భాషైనప్పుడు మనసును మనసు ఓదార్చడానికి మాటలెందుకు?

★★★

'టక్ టక్'మంటూ తలుపు చప్పుడయ్యేసరికి 'ఎవరు చెప్మా ఇంత రాత్రివేళ వచ్చింది?' అని ఆశ్చర్యపోతూ వెళ్లి తలుపు తీసింది జానకి.

తలుపు తెరిచేసరికి ఛెళ్లున ముఖాన కొట్టింది వర్షపు జల్లు. అరచేతిని అడ్డం పెట్టుకుంటూ చూసింది. ఎదురుగా భోరున కురుస్తున్న వర్షంలో నిలువునా తడిసిపోతూ నిలుచున్న రఘు.

''మీరా?'' అందామె ఆశ్చర్యంగా అతన్ని చూస్తూ. మరుక్షణం తేరుకుని ''అయ్యో! తడిసిపోతున్నారు. రండి లోపలికి'' అంటూ అతనికి దారి ఇస్తూ పక్కకు తప్పుకుంది.

''సారీ! మీకు ట్రబుల్ ఇస్తున్నాను'' అంటూ లోనికి అడుగుపెట్టాడతను.

''ఒక ఫ్రెండ్ దగ్గరకు వెళ్లాను. అక్కడే రాత్రి ఎనిమిది అయిపోయింది. ఇప్పుడు


ఫోను ద్వారా అప్పాయింట్‌మెంట్ తీసుకోండి.

పొట్టిగా వున్నారా?



• బట్టతలా ?
• స్థూలకాయులా ?
• ముఖంపై అవాంఛితరోమాలా ?
• ముఖంపై ముడుతలా ?
• జారిన, చిన్నవైన వక్షోజాలా ?
• రంగు తక్కువా ?
• పులిపురులు, పుట్టు మచ్చలా ? (పూర్తి నాన్ సర్జికల్)

ఇంకా మీకు కావలసిన అన్ని రకములైన ఆక్యుపంక్చర్, అరోమా, బ్యూటి ట్రీట్‌మెంట్స్‌కై సంప్రదించండి:

యూనిక్స్ ఒబెసిటీ అండ్ హెయిర్ వీవింగ్ క్లినిక్

★ సాంబశివపేట, 2వలైన, నాజ్‌సెంటర్, గుంటూరు. ఫోను: 222584
★ 408, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, కమ్మ సంఘం ఎంట్రన్స్ ఎదురుగా, అమీర్‌పేట, హైదరాబాదు. ఫోను: 3747121
★ ఏ బేస్‌మెంట్, మెడినోవా ఎదురుగా, మినర్వా కాంప్లెక్స్, సరోజిని దేవి రోడ్, సికింద్రాబాద్. ఫోను: 818322 (స్త్రీలకు మాత్రమే)
★ దిల్‌సుఖ్‌నగర్ బస్‌డిపో ఎదురు, ఆంధ్రాబ్యాంక్ అప్‌స్టైర్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాదు. ఫోను: 4064425. (స్త్రీలకు మాత్రమే)
★ మోడి జిరాక్స్ అప్‌స్టైర్స్, సిరిపురం జంక్షన్, విశాఖపట్టణము. ఫోను: 545787

బస్సులో ఏం వెళ్తావు? నా స్కూటర్ తీసుకెళ్లు అన్నాడు వాడు. ఇదిగో ఇలా వస్తుండగా దారిలో సడెన్‌గా వర్షం పట్టుకుంది. ఇక్కడకు వచ్చేసరికి మరింత పెద్దదయింది. కరెంట్ కూడా లేదుకదా. చీకటి. ఏం చేయాలో తోచలేదు. ఇంతలో మీరు గుర్తుకు వచ్చారు''

''ముందు తల తుడుచుకోండి. జలుబు చేస్తుంది'' టవల్ అందించిందామె.

''థాంక్స్'' అని టవల్‌తో తల తుడుచుకోసాగాడు. తెరచి వున్న తలుపులో నుండి వర్షం లోనికి పడుతోంది. తల తుడుచుకుంటూనే ''ఈ తలుపులు వేయకుంటే వర్షమంతా మీ గదిలోకే వచ్చేట్టుంది?'' అంటూ తలుపులు మూసాడు.

ఆమె వారించబోయింది. కానీ అప్పటికే అతడు గడియ కూడా వేసేసాడు.

''అదేనా బాత్రూమ్'' గదిలో ఓ మూల కనిపిస్తున్న చిన్న తలుపు వంక చూపిస్తూ అడిగాడతను.

అతని చనువుకు, చొరవకు ఉక్కిరిబిక్కిరవుతోందామె. 'ఔనన్నట్లు' తలాడించింది అప్రయత్నంగా.

''షర్ట్, పాంట్ బాగా తడిసిపోయాయి. కాస్త పిండేస్తే ఆరుతాయి కదా'' అంటూ చనువుగా బాత్‌రూమ్‌లోకి నడిచాడతను.

ఆమెకు ఏదోలా వుంది. అలా తలుపులు మూసిన గదిలో తామిద్దరమే ఉండడం. కానీ ఏం చేయాలో తోచని స్థితి.

రెండు నిముషాల తరువాత అతడు బాత్‌రూమ్‌లో నుండే కేకేసాడు.

''జానకిగారూ! లుంగీ వుంటే ఇస్తారా?''

''లుంగీయా?'' అడిగిందామె ఆశ్చర్యంగా.

''అదే! ఇప్పుడు మీ ఆడాళ్లు కూడా కడుతున్నారుకదా. మరి మీరు కూడా...''

మనిషి కనిపించకున్నా అతని గొంతులోని కొంటెదనానికి సిగ్గుపడిందామె. ''అబ్బే లేదండీ.'' కంగారు, బిడియం కలగలసి తడబడింది ఆమె గొంతు.

''లేదా! మరెలా?'' ఒక్క క్షణం ఆలోచించి ''పోనీ చీర'' అన్నాడతను ఏదో స్ఫురించినట్టుగా.

''చీరా?''

''చీర మడిస్తే పంచె అవుతుందికదా! ఆ... ఇక్కడేదో ఉన్నట్టుంది కట్టుకోనా?''

ఆమెకు ఒక్కక్షణం అర్థంకాలేదు. అర్థమయ్యేసరికి చచ్చేంత సిగ్గేసింది. ''అయ్యో! వద్దండీ'' అంటూ కంగారుగా బాత్రూమ్ తలుపు తట్టబోయింది.

అదే క్షణంలో అతడు ఆ తలుపును తెరిచాడు. తట్టడానికి ముందుకు వాలిన చేతికి తలుపు అందక అడుగు జారి ముందుకు తూలి బయటకు రాబోతున్న అతనిపై పడింది.

ముందుకు చాచివున్న చేతులు తూలి అతని మెడపై వ్రాలి అలా అల్లుకుపోయింది. ఎత్తయిన ఎద పొంగులు పూల గుత్తుల్లా మెత్తగా అతని గుండెలకు హత్తుకుంటూ మత్తుగా నలిగిపోయాయి. అతడు చటుక్కున ఆమెను పొదివి పట్టుకున్నాడు. నడుమును పట్టిన చేయి ఆ సన్నని వంపున నిలువలేక సన్నసన్నగా జారి పిరుదులపై చేరి కసిగా హత్తుతుంటే వెన్నును చుట్టిన చేయి పైపైకి మెడవంపును తాకి ఆమెను విల్లులా కాస్త వెనక్కు వంచుతుంటే పట్టలేని తమకంతో ముందుకు వ్రాలి ఆమె పెదవులను అందుకున్నాడతను.

ముందుకు చాచివున్న చేతులు తూలి అతని మెడపై వ్రాలి అలా అల్లుకుపోయింది. ఎత్తయిన ఎద పొంగులు పూలగుత్తుల్లా మెత్తగా అతని గుండెలకు హత్తుకుంటూ మత్తుగా నలిగిపోయాయి. అతడు చటుక్కున ఆమెను పొదివి పట్టుకున్నాడు.

నడుమును పట్టిన చేయి ఆ సన్నని వంపున నిలువలేక సన్నసన్నగా జారి పిరుదులపై చేరి కసిగా హత్తుతుంటే వెన్నును చుట్టిన చేయి పైపైకి మెడవంపును తాకి ఆమెను విల్లులా కాస్త వెనక్కు వంచుతుంటే పట్టలేని తమకంతో ముందుకు వ్రాలి ఆమె పెదవులను అందుకున్నాడతను.

లోవోల్టేజీలోని కరెంట్ చిన్నగా షాక్ కొట్టినట్టు సన్నగా వణికింది ఆమె మేను.

ఆ ఒంటరి లోగిలి, ఆ బిగి కౌగిలి, ఆపైన పెదవులు చేసిన తీపి ఎంగిలి కలగలిసి ఎదలో రేపిన గిలి, గిలిగింతై పులకరింతై పరవశించిపోతూ మత్తుగా మూల్గిందామె.

పెదవులకద్దిన పెదవుల మధ్య అతని నాలుక అల్లరిగా పంటికొసలను పలకరిస్తూ పరుగులు తీస్తుంటే ఏదో తెలియని హాయితో ఆమె గాలిలో తేలిపోసాగింది.

ఆమెకు తెలుస్తూనే వుంది. అతడు తనను మంచంపైకి చేర్చడం, తన చీర కుచ్చిళ్లను లాగడం, తనను వివస్త్రను చేయడం. అతని ప్రతి చర్యను ప్రతిఘటిద్దామనే అనుకుందామె.

కానీ ఏదో వివశత్వం.

రగిలిన కోర్కెతో మరిగిపోతున్న తనువు అతని చేతిలో మైనపు బొమ్మలా కరిగిపోయింది.

★★★

బద్ధకంగా వళ్లు విరుచుకుంటూ లేచింది జానకి. వళ్లంతా నొప్పులు. నిద్దుర లేమితో మండుతున్న కళ్లు. కష్టంమీద కనురెప్పల నెత్తింది. నలిగిన పక్కపై నగ్నంగా వుంది తను. సిగ్గుతో ముడుచుకుపోయింది. చటుక్కున దుప్పటిని లాక్కుని కప్పుకుంది.

''ఛ! ఛ! రాత్రి ఏమయింది తనకు? ఎంతో జాగ్రత్తగా వుండే తను ఆ క్షణం అతని ముందు ఎందుకు బలహీనురాలైపోయింది. ఎలా లొంగిపోయింది?'' తనను తాను తిట్టుకుంది.

ఒక్కక్షణం తరువాత బాధగా నిట్టూర్చి–

'ఈరోజే రఘుతో తమ పెళ్లి విషయం మాట్లాడాలి. ఇంత జరిగాక కూడా బాధ్యతలూ, బరువులూ అంటూ గిరి గీసుకుంటే ఎలా? అయినా రఘు చాలా మంచివాడు. తనను అర్థం చేసుకున్నవాడు. తనతో అన్నీ పంచుకున్నవాడు. ఆ మాత్రం తన బాధ్యతల్ని పంచుకోలేడూ!'

ఆలోచనల్లో ఆశలు చివురులు వేస్తుంటే మెల్లగా మంచం దిగింది. క్రింద కుప్పలా పడివున్న చీరను అందుకోవడానికి ముందుకు వంగింది.

అప్పుడు చూసిందామె చీరపై మడతలు పెట్టబడి వున్న కాగితాన్ని. ఆత్రంగా అందుకుని చదవసాగింది.

''జానకీ డార్లింగ్!

థాంక్యూ!

అదే! రాత్రి నీవిచ్చిన సుఖానికి.

ఏమిటీ! అంత పచ్చిగా చెబుతున్నాననా? నిజం. ప్రౌఢ వయసువరకూ పదిలంగా దాచుకున్న కన్నెతనాన్ని పక్కపై పరచి అందించావు కదా. అందుకూ!

నాకు తెలుసు. ఈ క్షణం నీవేం ఆలోచిస్తున్నావో! పెళ్లి గురించేగా! అదేమిటో కాలు జారిన ఆడాళ్లంతా పెళ్లో పెళ్లో అంటారు. కాదంటే కాళ్లపై పడతారు. మరి మగాళ్లో! కౌగిలి అంటే సరేగానీ తాళి అంటే సారీ అంటారు.

మరి నేనూ మగాణ్నేకదా?

ఏమిటీ? ఆశ్చర్యపోతున్నావా! వద్దమ్మా! దిస్ ఈజ్ మై కారెక్టర్. ఏం చేయను చెప్పు. నాకు డబ్బు, అందం, హోదా, ఆకర్షణ ఏమీలేవు. మరి నాలాంటివాడికి ఏ అమ్మాయైనా ఎలా చిక్కుతుంది? అందుకే ఈ మంచతనపు ముసుగు.

నాకు తెలుసు మీలాంటివారు కాస్త ఆప్యాయత చూపిస్తే కరిగిపోతారు. కన్నీళ్లు తుడిస్తే కౌగిలిలో వరిగిపోతారు.

సో! రాత్రి విందుతో ఈ డ్రామా ముగిసినట్టే. మకరందం గ్రోలాక మరో పువ్వును చూసుకోవాలిగా! భయపడకు. నేనెవరికీ చెప్పను. మంచివాణ్ణికదా. నీవంటావా అది నీ ఇష్టం.

చెబితే కాలుజారిన పిల్లవౌతావు.

చెప్పకుంటే, పెదవి విప్పకుంటే ఎప్పటికీ కన్నెపిల్లవే!''

'కన్నెపిల్ల' అన్న ఆ ఒక్క మాట కోటి గొంతులతో తనను గేలి చేస్తుంటే భోరున ఏడుస్తూ కుప్పలా కూలిపోయిందామె

★